



భీమవరంలో జరుగుతున్న సిఐటియు రాష్ట్ర మహాసభల్లో చిత్తూరు జిల్లా నాయకులు

## రబీ సాగు విస్తీర్ణం పెంపునకు చర్యలు చేపట్టండి

**కలెక్టర్ ఎం. హరి నారాయణన్**

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** జిల్లాలో క్షేత్రస్థాయిలో పంట సాగుకు అనుకూలించే ప్రతి సెంటు భూమిలో రైతు సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్ తెలిపారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళికష్ణతో కలసి, ఏడిలు, ప్రకతి వ్యవసాయం డిపిఎంఓలతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రైతు లాభసాటి వ్యవసాయం చేసేందుకు అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో రైతులకు అందించేందుకు రైతు భరోసా కేంద్రాలు, అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు ఉన్నారని, వీరందరూ రైతులకు సకాలంలో పంటసాగుకు అవసరమైన సలహాలు, సూచనలు అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సాగుకు అనుకూలమైన భూమి ఒక సెంట్ కూడా ఖాళీ లేకుండా రైతుసాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది కషి చేయాలన్నారు. సబ్సిడీతో వేరుశనగ విత్తనాలు పొందిన రైతులు వాటిని సాగుకు వినియోగిస్తున్నది లేనిది పరిశీలించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్న ఎరువులు, విత్తనాలు ఇతరత్రా సేవలను పూర్తి పారదర్శకంగా చేయాలన్నారు.

జిల్లాలో పొలంబడిలో భాగంగా కేటాయించిన లక్ష్యాన్ని మించి చేపట్టాలన్నారు. ప్రకతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా రైతులకు అవసరమైన శిక్షణను నిర్వహించాలని, వారు పండించే పంటలకు మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించే అంశాల పై దష్టి సారించాలని సూచించారు. జిల్లాలో రబీ-2022కు సంబంధించి ఈ-కర్షక్ ద్వారా 14,254 మంది రైతులకు చెందిన 17,864 ఎకరాల భూమిని ఈ-క్రాప్ నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ-కర్షక్ ద్వారా ఖరీఫ్ 2022లో 3,53,410 ఎకరాలను ఈ-క్రాప్ బుకింగ్ చేయడం జరిగిందని, ఇందులో 3,19,440 ఎకరాల భూములకు చెందిన రైతులకు ఈకేవైసి పూర్తి అయ్యిందని తెలిపారు. మండూస్ తుపాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులకు 80శాతం సబ్సిడీతో విత్తనాలను పంపిణీ చేయడంలో భాగంగా 137.63 హెక్టార్లలో వేరుశనగ పంట నష్టపోయిన 382 మందిలకు 201 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసామన్నారు. 2022-23 రబీకి సంబంధించి 8578.8 హెక్టార్లలో వివిధ రకాల పంటలను పండించడం జరిగిందని, పిఎం కిసాన్‌లో భాగంగా ఇప్పటి వరకు 1,46,197 మంది రైతుల పంట భూములకు ఈ కేవైసి నిర్వహించడం జరిగిందన్నారు. ఖరీఫ్ 2022లో రూ.13,84,79,141ల సబ్సిడీతో 92,065మంది రైతులకు 40,349 క్వింటాళ్ళ వేరుశనగ, రూ.69,27,124ల సబ్సిడీతో 6,201మంది రైతులకు 1,716 క్వింటాళ్ళ గ్రీన్ మాన్యుర్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. రబీ సీజన్‌లో డిసెంబర్ వరకు 1,650క్వింటాళ్ళ వేరుశనగ, 42.6 క్వింటాళ్ళ మినుములు, 11.2 క్వింటాళ్ళ పచ్చపెసరు విత్తనాలను పంపిణీ చేశామన్నారు. ఆర్‌బికేల ద్వారా ఖరీఫ్‌లో 8,389 మెట్రిక్‌టన్నులు, 2022-23 గాను డిసెంబర్ 31నాటికి 6,048 మెట్రిక్ టన్నుల మొత్తం 12,036 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతుల ఇంటి వద్దకే చేర్చడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో ఏడిఏ వాసు, డిడిఏ సాయిల్ కన్జర్వేషన్ హబీబ్ బాష, ఏడిలు శివకుమార్, ఉమ, అన్నపూర్ణ దేవి, సౌభాగ్య లక్ష్మి, దీక్షా కుమారి, నాగ పద్మిని, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

## అర్హులైన ప్రతి పేదవాడికీ పింఛన్

**ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి**



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం

**ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం:** అర్హులైన ప్రతి పేదవాడికి గతంలో ఎన్నడూ లేనివిధంగా గ్రామీణ ప్రాంతాల్లో పింఛన్ అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రైవేటు కల్యాణ మండపంలో కొత్తగా మంజూరైన 216 పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పింఛన్ కోసం దరఖాస్తు చేసుకుంటే జన్మభూమి కమిటీలు సిఫార్సులు ఉండాలని, అలా ఉన్నవారికి పింఛన్లందేవని అన్నారు. అయితే సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులందరిని గుర్తించి పింఛన్లను పంపిణీ చేశారన్నారు. ఇప్పటికే ఈ మండలంలో 5754 మందికి వివిధ రకాలైన పింఛన్లు అందుతున్నాయని, మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ఈరోజు పింఛన్లు ఇచ్చామన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమపథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి రమణ ప్రసాద్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి గురువారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, స్థానిక సర్పంచ్ హరిత కుప్పయ్య, మాజీసర్పంచ్ విజయబాబు, ఎంపీడీవో కష్ణయ్య పాల్గొన్నారు.

**గంగాధరనెల్లూరు:** పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి చేకూర్చుతున్నామని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. మంగళవారం జీడినెల్లూరు ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో కొత్తగా మంజూరైన 354 పెన్షన్లను లబ్ధిదారులకు అందించారు. ఎంపీపీ అనిత, జెడ్పిటిసి లక్ష్మీప్రియ, సింగిల్ విండో అధ్యక్షులు వేల్కూరు బాబురెడ్డి, ఎంపీడీవో శ్రీదేవి, తహసిల్దార్ ఇన్బనాధన్, మండల పార్టీ అధ్యక్షులు పూర్ణచంద్రారెడ్డి, సురేందర్ రెడ్డి, చిన్నమరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఏకాంబరం, బలరామిరెడ్డి, వైస్‌ఎంపీపీలు హరిబాబు, పాల్గొన్నారు.

**గంగవరం:** మండలంలోని ఎంపిడీఓ కార్యాలయంలో పెరిగిన ఫించన్లను 288 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే వెంకటేగౌడ అందజేశారు. కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్లు, అధికారులు, సర్పంచ్‌లు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.


**రొంపిచెర్ల:** మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన127 నూతన పెన్షన్లను ఎంపీపీ పురుషోత్తం రెడ్డి పంపిణీ చేశారు. జెడ్‌పిటిసి రెడ్డీశ్వర్ రెడ్డి, ఎంపీడీవో రాజేంద్ర, వైస్ ఎంపీపీలు విజయ్‌శేఖర్ బాబు,నులు రెడ్డప్ప, సర్పంచులు ఇబ్రహీం ఖాన్, నాగిరెడ్డి, రమణయ్య, సుధారాణి, సుష్మ, హేమలత, వైసిపి నాయకులు చెంచురెడ్డి, కోట వెంకటరమణ, విజయ్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

**రామకుప్పం:** స్థానిక ఎంపిపి కార్యాలయంలో మంగళవారం మండలానికి కొత్తగా మంజూరు అయిన 220 పింఛన్లు ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జడ్పిటిసి నితిన్ రాఘవ్ అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బాబు రెడ్డి, కోకన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్ మురళి కష్ణ , ఎంపిడిఓ రాధాకష్ణ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**వెదురుకుప్పం:** మంగళవారం తిప్పినాయుడుపల్లి పంచాయతీలో కొత్తగా మంజూరైన పింఛన్లను, ఓటిఎస్ పత్రాలను సర్పంచ్ పి.రాజశేఖర్ రెడ్డి, ఎంపిటిసి కె.భాస్కర్‌ల చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు.

**శాంతిపురం:** సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా సిఎం జగన్ పాల చేస్తున్నారని జడ్పిటిసి సభ్యుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొలమడుగు, శివరాంపురం, కడపల్లి, అబకలదొడ్డి, పంచాయతీలలో పెరిగిన, నూతన పింఛన్లను ఆయన లబ్దిదారులకు అందించారు. ఎంపీడీవో హేమామాలిని, సర్పంచ్‌లు పద్మావతి భాస్కర్‌రెడ్డి, పార్వతమ్మ, మంగమ్మ, జె.చక్రపాణిరెడ్డి పాల్గొన్నారు.

**బైరెడ్డిపల్లి :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకటేగౌడ పింఛన్ దారులకు పెంచిన పింఛన్‌ను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మొగసాల కష్ణమూర్తి, జడ్పిటిసి కేశవులు, ఎంపీపీ మొగసాల రెడ్డప్ప, సర్పంచ్ వెంకటేష్ పాల్గొన్నారు.



గంగవరంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

## పౌర హక్కుల్ని అణచివేయడం దారుణం

**రోడ్‌షోలు, ర్యాలీలు నియంత్రించేందుకు జారీ చేసిన జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు**

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:**

రాష్ట్రప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇటువంటి జీవోను తీసుకొచ్చిందని, పోరాడి సాధించుకున్న పౌరహక్కుల్ని కుంటిసాకులతో అణచివేయడం దారుణమని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కందుకూరు, గుంటూరు ఘటనలను ఆసరాగా చేసుకొని రాష్ట్ర, మున్సిపల్, పంచాయతీ రోడులలో సభలు, ర్యాలీలు, రోడ్‌షోలు నిషేధించడం అప్రజాస్వామికం అన్నారు. రోడ్లపైన ర్యాలీలు, సభలు జరిపితే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయనుకుంటే గుంటూరులో గ్రౌండ్‌లో సభ జరిపినప్పటికీ దుర్ఘటన జరగడం, పోలీసు వైఫల్యం స్పష్టంగా కనపడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజాస్వామ్య, పౌరహక్కులను కాలరాయటానికి ఇటువంటి జీవో తీసుకురావడం గర్హనీయమన్నారు. ఇప్పటికే కార్మికులు, రైతులు, ప్రజలు తమ కోర్కెలు, హక్కుల కోసం ఆందోళనలు చేయకుండా రాష్ట్రప్రభుత్వం, పోలీసు యంత్రాంగం అణచివేస్తున్నదని, ముందస్తు అరెస్టులు చేస్తున్నదని, సభలకు, ర్యాలీలకు అనుమతినివ్వడం లేదని అన్నారు. ఊరికి దూరంగా ప్రజలతో సంబంధం లేకుండా సభలు జరుపుకోవడం సిపిఎంకు ఆమోదయోగ్యం కాదని, ప్రధాన పట్టణాలలో సభలు జరుపుకోడానికి అవసరమైన మైదానాలను కేటాయించాలని, ప్రదర్శనలకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ జీవో అమలు చేయడమంటే ప్రజలు, ప్రతిపక్షాలు, ప్రజాతంత్రవాదుల నోరునొక్కే ప్రయత్నమే అన్నారు. నిరసన తెలియజేసే హక్కును కూడా నిషేధిస్తున్నదని అన్నారు. ప్రజాతంత్రవాదులు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాలు, న్యాయకోవిదులు దీన్ని వ్యతిరేకిస్తూ ముందుకు రావాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తున్నదని తెలిపారు.

## భూ రీసర్వేను పారదర్శకంగా చేయండి

**ప్రజాశక్తి- యాదమరి:** వైఎస్సార్ జగనన్న భూ రీసర్వే పారదర్శకంగా పూర్తి చేయాలని తహశీల్దార్ వై.చిట్టిబాబు, డీఏఈ సుధాకర్ నాయుడు సర్వే సిబ్బందికి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని 144 ఓటివారిపల్లె రెవెన్యూ గ్రామంలో చేపడుతున్న జగనన్న రీసర్వే పనులను పరిశీలించారు. గ్రామంలో నాలుగు బందాలుగా ఏర్పడిన చేపడుతున్న సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. వాళ్ళు ఎలా సర్వే చేస్తున్నారని వాటిని పరిశీలించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ భూముల స్వకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రీసర్వే పనులు శాస్త్రీయంగా ప్రణాళిక బద్ధంగా పారదర్శకంగా సర్వే చేపట్టాలని సిబ్బందికి సూచించామని తెలిపారు. మండలంలో ఆరు రెవెన్యూ గ్రామాలైన మాధవరం, జంగాలపల్లి, బుడితిరెడ్డిపల్లి, మధిర కొత్తపల్లి ,186 నడింపల్లి ,144 ఓటేరిపల్లిలో 17బందాలు రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులు గుర్తింపు పూర్తి చేశామని, ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. అటు తర్వాత పట్టా రైతుల భూములను గుర్తింపు ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. భూమి అన్న సామెత ప్రకారం పొలాన్ని దున్నే వాడికి భూమిపై కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఆర్ఓఆర్ రీసర్వే బౌండరీ చట్టానికి లోబడి అనుభవదారులకు భూహక్కులు వారి భూములకు కూడా పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రీసర్వేలో నిజమైన అనుభవదారుడికి పట్టాలు పంపిణీ చేసేందుకు ఈ సర్వే సిబ్బంది, పూర్తిస్థాయిలో పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసర్వేలో మండల సర్వేయర్ చిరంజీవి, కమ్యూనిటీ సర్వేయర్ ప్రేమ్, విలేజ్ సర్వేయర్లు ప్రభాకర్‌రెడ్డి, వీఆర్వోలు, కుమార్, రీసర్వే విలేజ్ సర్వేయర్స్, వీఆర్వోలు, వీఆర్ఏలు , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



- 144 ఓటేరి పల్లెలో చేపడుతున్న భూరీసర్వేను పరిశీలిస్తున్న డీఏఈ, తహశీల్దార్

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**ప్రజాశక్తి- యాదమరి :** పిఆర్‌టియు టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం యాదమరి ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి రుక్మిణి, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి హెచ్‌ఎం గిరిరాజా ఆధ్వర్యంలో 60 మంది మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. వైస్‌ప్రెసిడెంట్ కనకాచారి, శివప్రసాద్, సురేష్ రెడ్డి, షకిల్ పాల్గొన్నారు.

**పాలసముద్రం:** మండలంలోని బల్లికంద్రిగ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో మంగళవారం జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ ఉదయ లక్ష్మి, జడ్పిటిసి సభ్యుడు అన్బలగన్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు, అనంతరం బలిజి కంద్రిగ సిఆర్సి పరిధిలోని మహిళా ఉపాధ్యాయులకు మాజీ ఎంపీపీ ఇందిరమ్మ, జడ్పీటీసీ సభ్యుడు అన్ బాలగన్ ఘన సన్మానం చేశారు. ఉపాధ్యాయులు సునీత, విజయ కుమారి, వాణిశ్రీ, ఎస్తర్ రాణి పాల్గొన్నారు.

**పలమనేరు:** పలమనేరు పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలను మంగళవారం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబుల్ రాజు, ఈశ్వర్, సుబ్రమణ్యం రాజా, జయంతి, సోము, కవిత, అస్మిత పాల్గొన్నారు.

**వెదురుకుప్పం:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానోపాధ్యాయులు పి.వెంకటరమణారెడ్డి సైన్స్ ఉపాధ్యాయులు గౌరి శ్యామల, జ్యోత్స్న లను దుస్సాలువులతో సన్మానించారు. మునిరత్నం, ఉమామహేశ్వర్, శ్రీనివాసులు,గోపాల్, మస్తాన్, ఈశ్వరయ్య, గౌతం, డాక్టర్ బండి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

**కార్వేటినగరం:** భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయరాలు సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా విద్యాశిక్షణా సంస్థ(డైట్) కళాశాల ప్రిన్సిపాల్ చెంగల్రాజు అన్నారు. డైట్ కళాశాలలో ఛాత్రోపాధ్యాయులు, అధ్యాపకులు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఆదర్శ పాఠశాలలో హెచ్‌ఎం గాజుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## నిర్మాణ పనులు వేగవంతం చేయండి: కలెక్టర్

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:**

జిల్లాలోని మునిసిపాలిటిలలో నిర్మాణం జరుగుతున్న అర్బన్ హెల్త్‌సెంటర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చిత్తూరు, నగరి, పలమనేరు, పుంగనూరు, కుప్పం మునిసిపల్ కమిషనర్లతో అర్బన్ హెల్త్‌సెంటర్ల పురోగతి, టిడ్కో ఇండ్ల మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుంగనూరు, కుప్పం మునిసిపాలిటిలలో జరుగుతున్న హెల్త్‌సెంటర్లను ఈ సంక్రాంతి లోపు పూర్తిచేయాలన్నారు. అలాగే పలమనేరు మున్సిపాలిటిలలో జరుగుతున్న హెల్త్‌సెంటర్ నిర్మాణ పనులను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని, చితూరు కార్పోరేషన్ పరిధిలో మాపాక్షిలో జరుగుతున్న హెల్త్ సెంటర్ పనులను సంక్రాంతి లోపు, ప్రశాంతి నగర్, మురకంబట్టులలో జరుగుతున్న హెల్త్ సెంటర్ల పనులను ఈ నెలాఖరు లోపు పూర్తి చేసేలా లక్ష్యాలలను నిర్దేశించుకోవాలన్నారు. టిడ్కో ఇండ్ల వద్ద మౌలిక వసతుల కల్పనపై కమీషనర్లు శ్రద్ధ పెట్టాలని, మునిసిపల్ పరిధిలో ఆదాయం పెంపును అవసరమైన పన్నుల వసూళ్ళ పై చర్యలు చేపట్టాలన్నారు.

## సవాళ్లు... ప్రతిసవాళ్లు..!

### ప్రత్యక్ష పోరుకు దిగుతున్న నేతలు

### కాక పుట్టిస్తున్న మాటలు

**ప్రజాశక్తి- వికో**

'చూడు.. ఒకవైపే చూడు.. రెండోవైపు చూడాలనుకోకు మాడిపోతావ్..' అనే డైలాగ్‌ను మరిపించే విధంగా.. పలమనేరు నియోజకవర్గంలోని అధికార పార్టీ వైసిపి ఎమ్మెల్యే వెంకటే గౌడ, ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ నేత మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పరస్పరం ఇరువురి నేతలు తమ మాటల తూటాలతో సవాళ్లు ప్రతిసవాళ్లతో ఎన్నికల వేడిని రాజేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని గంద్రాజుపల్లిలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అమరనాథ రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన గాడిలో పడాలంటే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పోవాలి.. బాబు మరలా రావాలి.. అని పిలుపునిచ్చారు. అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్రపాలన మరల గాడిలో పడాలంటే ముఖ్యమంత్రిగా మరల చంద్రబాబు నాయుడు రావాలని, దానికి ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకపాలనను ప్రశ్నిస్తున్న తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలపై అక్రమకేసులు పెట్టడాన్ని వారు దుయ్యబట్టారు. ఇదే క్రమంలో నియోజకవర్గంలో ఇప్పటికీ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధే కనబడుతోందని వైసిపి ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో టకారు సిమెంట్ అయినా వేశారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే వెంకటే గౌడను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మండల కేంద్రమైన వికోటలో ఏర్పాటు చేసిన వైసిపి కార్యకర్తలు నేతల సమావేశంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ నేతలను ఉద్దేశించి ఘాటుగా స్పందించారు. టిడిపి నేతలు లేదా అమర్నాథరెడ్డితో నియోజకవర్గంలో అభివద్ధిపై ఎక్కడైనా చర్చకు తాను సిద్ధమని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. తాను గెలిచిన తర్వాత అనునిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో కోట్లాది రూపాయలు ప్రజల అభివద్ధి సంక్షేమానికి వెచ్చించామన్నారు. నాడు- నేడుతో జరుగుతున్న అభివద్ధి గ్రామాల్లో నిర్మించిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్కు, జగనన్న కాలనీలు కోట్లాది రూపాయలు వెచ్చించి వేసిన సిమెంట్‌రోడ్లు కనబడలేదా అని ప్రశ్నించారు. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల అగ్రనేతలు సవాళ్లు.. ప్రతిసవాళ్లు విసురు తుండటంతో నియోజకవర్గంలోని గ్రామాల్లో ఇప్పటి నుండే ఎన్నికల వేడి రాజుకుంటోంది.





**శ్మశాన వాటికలకు**

## వారం లోగా స్థలాలు కేటాయించాలి

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:**

రీసర్వే ప్రక్రియ వేగవంతం చేయాలని, 22ఎ దరఖాస్తులు పరిష్కరించాలని, ఈకేవైసి పూర్తి చేయాలని, మ్యుటేషన్‌లను పూర్తిచేయాలని, ఎస్సీ హ్యాబిటేషన్లలో శ్మశాన స్థలాలను శనివారంలోగా ఇవ్వాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. మంగళవారం సాయంత్రం రీసర్వే, వివిధ రెవెన్యూ సమస్యలపై ఆర్‌డిఓలు, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వేలో 823 గ్రామాలకు గాను 753 గ్రామాల్లో రీసర్వే పనులకు సంబంధించి డ్రోన్‌సర్వే పూర్తి అయిందని, 253గ్రామాలకు సంభందించి ఒఆర్‌ఐలు రాగా 200 సక్రమంగా ఉన్నాయని మొదటి దశలో 134 పూర్తి కాగా 53 ఒఆర్‌ఐలు క్వాలిటీలో ఫెయిల్ అయ్యాయని 66గ్రామాలకు సంబంధించి సర్వే కార్యక్రమాలు వివిధ దశలలో జరుగుతున్నాయని అన్నారు. ఒఆర్‌ఐలు ఫెయిల్ అయిన గ్రామాలలో గ్రామ కంఠం,ప్రభుత్వ భూములను పూర్తిచేయాలన్నారు. 22ఎకి సబంధించి ఫైల్స్‌ను క్లియర్ చేయాలన్నారు. అదేవిధంగా ఈకేవైసీ చేటాలన్నారు. భూహక్కు పత్రాలను వేగవంతంగా పంపిణీ చేయాలన్నారు. మ్యుటేషన్‌లను వేగవంతంగా పరిష్కారం చేయాలన్నారు. జిల్లాలో స్మశాన వాటికలకు సంభందించి మొదట స్థలాలు లేని గ్రామాలను గుర్తించి, స్థలాలను పరిశీలించి శనివారం లోగా పంచాయతీ రాజ్ శాఖకు అప్పగించాలని అన్నారు. అసైన్‌మెంట్ ల్యాండ్ విషయంలో నిర్ణయం పూర్తి చేయాలని అన్నారు. రిజర్వాయర్లుకు పరిహారానికి సంబంధించి అవార్డులను వెంటనే ప్రకటించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఆర్‌డిఓలు రేణుక, సజన, శివయ్య, ఎస్‌డిసి పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనకు రూట్ పరిశీలన

**ప్రజాశక్తి- గుడిపల్లి:** మండలంలో 6వ తేదీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో భాగంగా పలమనేరు డిఎస్పి సుధాకర్ రెడ్డి చంద్రబాబు పర్యటించన్ను రూట్‌ను మంగళవారం పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా డిఎస్పి గుడిపల్లి బస్టాండ్ ప్రాంగణం, చిన్నగొల్లపల్లి సంగానపల్లి రోడ్డు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో కుప్పం రూరల్ సిఐ రియాజ్, గుడిపల్లి మండల సబ్‌ఇన్స్పెక్టర్ రామాంజనేయులు, నాయకులు ఆర్.చంద్రశేఖర్, టిఎం.బాబు నాయుడు, సుబ్రమణి, సురేష్, శీను పాల్గొన్నారు



సమావేశం జరుగనున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డిఎస్పి

## ఏనుగుల దాడిలో చెరకు తోట ధ్వంసం

**ప్రజాశక్తి- సోమల:**

మండలంలోని చెరుకువారిపల్లి పంచాయతీ నాయనవారి పల్లికి చెందిన మహేశ్వర నాయుడు చెరకు తోటపై ఏనుగుల మంద దాడి చేసి అర్థఎకరాకు పైగా చెరకు పంటను పూర్తిగా నాశనం చేసినట్టు రైతు తెలిపారు. రెండు ఎకరాలలో చెరకుతోట సాగు చేయగా ఏనుగులు మంద దాడిలో అర్థఎకరా పూర్తిగా ధ్వంసం అయినట్టు వీఆర్వో పురుషోత్తం తెలిపారు. అదేవిధంగా బాలకష్ణ నాయుడుకు చెందిన మామిడి చెట్లను కూడా కొమ్మలు విరిచి వేశాయని వీఆర్వో తెలిపారు.



చెరుకు తోటను ధ్వంసం చేసిన ఏనుగులు

## నేటి నుంచి మంత్రి పల్లెబాట

ప్రజాశక్తి- సోమల

నేటి నుంచి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమల మండలంలో నాలుగు రోజులు పాటు పల్లె పబాట కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తారని ఎంపీడీవో నాగరాజు తెలిపారు. పర్యటనలో భాగంగా మొదటి రోజు 4వ తేదీ 81 చిన్న ఉప్పరపల్లె, నంజంపేట, పొదలగుంటపల్లె, ఎస్.నడింపల్లి, సోమల గ్రామ పంచాయతీలలో, 5వ తేదీ అన్నెమ్మగారిపల్లి, పేటూరు, పెద్ద ఉప్పరపల్లి, ఆవులపల్లి పంచాయతీలలో, 6న ఇరికిపెంట, సోమల, నెల్లిమంద, కందూరు, తమ్మి నాయుని పల్లి పంచాయతీలలో, 7న కందూరు, వల్లిగట్ల, కామిరెడ్డి వారిపల్లి పంచాయతీలలో పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి సమస్యలను, వినతులను స్వీకరిస్తారని తెలిపారు. మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## పంచాయతీల ఆదాయం పెంపు పై దృష్టి

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** ప్రజల ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం గ్రామాలలో సురక్షితమైన మంచి నీటి సరఫరా చేసే విషయానికి సంబంధించి 15రోజులకు ఒకసారి నీటి ట్యాంక్‌లను శుభ్రం చేయాలని ఈఅంశంపై పంచాయతీ సెక్రటరీలు ఖచ్చితంగా దష్టి పెట్టాలని కలెక్టర్ యం.హరి నారాయణన్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈఓ పిఆర్డిలు, పంచాయతీ సెక్రటరీలతో పంచాయతీ స్థాయిలో చేపడుతున్న పారిశుధ్య నిర్వహణ, ట్యాక్స్ కలెక్షన్, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల పురోగతి, పంచాయతీల ఆదాయం పెంపు తదితర అంశాల పై డిపిఓ లక్ష్మి, డిపిఎంఓ షణ్ముగంలతో కలసి సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు పడిన కారణంగా అంటువ్యాధులు ప్రబలే అవాశం ఉన్నందున గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, సురక్షిత మంచి నీరు సరఫరాపై పంచాయతీ సెక్రటరీలు దష్టి పెట్టాలన్నారు. ఇందుకోసం వాటర్ ట్యాంక్ లను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలని, అందుకు సంబంధించిన ఫోటోలను సంబంధిత యాప్‌లలో అప్‌లోడ్ చేయాలన్నారు. గ్రీన్ అంబాసిడర్ల సహాయంతో తడిచెత్త, పొడిచెత్తను విడివిడిగా సేకరించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల ద్వారా వర్మీ కంపోస్ట్ తయారీ, దాన్ని ఆదాయ వనరుగా మార్చే విషయంలో చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుని అమలు చేయాలన్నారు. ప్రజల నుంచి అందే సమస్యలపై వెంటనే స్పందించాలని, పన్నుల వసూళ్ళపై ఈఓపిఆర్డిలు పంచాయతీల వారీగా సమీక్షించాలన్నారు. నూతనంగా మంజూరైన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఇంకనూ ప్రారంభం కానిచోట పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 697 గ్రామ పంచాయతీల్లో 591 చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు ఉన్నాయని, నూతనంగా 97 మంజూరు కావడం జరిగిందన్నారు. ఇందులో 51 పురోగతిలో కలవని, 5,905 కేజీల వర్మీ కంపోస్ట్‌ను అమ్మడం ద్వారా రూ.47,286లు, 4731 డ్రైవేస్ట్‌ను అమ్మడం ద్వారా రూ.34,573లు ఆదాయం రావడం జరిగిందన్నారు. సిటిజెన్ గ్రీవెన్స్ రిపోర్ట్ ఇప్పటివరకు 1603 సమస్యలు అందగా 1,495 పరిష్కరించడం జరిగిందని తెలిపారు. స్వమిత్రకు సంబంధించి 765 గ్రామాలలో డ్రోన్ ఫ్లై పూర్తికావడం జరిగిందని, ఓఆర్ఐ మ్యాప్-1ను 9గ్రామాలలో తీసుకోవడం జరిగిందని, గ్రౌండ్ ట్రూతింగ్ 85గ్రామాలలో చేయడం జరుగుతున్నదని డిపిఓ కలెక్టర్‌కు వివరించారు.

## సేవాభావంతో ఉత్తమ పౌరులుగా ఎదగాలి



**ప్రజాశక్తి- ఎస్ఆర్‌పురం:** విద్యార్థులు విద్యార్థి దశలో సేవాభావం క్రమశిక్షణ అలవర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సేవా భవాని పెంపొందించుకోవాలని విశ్రాంత ఉపాధ్యాయిని శ్యామలాదేవి అన్నారు . మంగళవారం మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన కుమారుడు ప్రస్తుత అమెరికాలో ఉంటూ పేద విద్యార్థులకు చేయూత అందిస్తున్న గిరిప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. తాను పనిచేసి రిటైర్మెంట్ తీసుకున్న ఈ పాఠశాల అంటే తనకి ఎంత గౌరవం అన్నారు. తన జీవిత కాలంలో ఎక్కువ కాలం ఈ పాఠశాలలోనే పనిచేసినట్లు తెలిపారు. ఆమె కుమారుడు ఈ పాఠశాల పూర్వవిద్యార్థి గిరిప్రసాద్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశలో నేర్చుకోవాల్సిన విషయాలు గురించి తెలిపారు. తాను ఈ పాఠశాలలో చదివి ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డా నన్నారు. ప్రపంచ దేశాల్లో భారతీయులకు ప్రత్యేక గుర్తింపు ఉందని మన దేశంలో విద్యార్థులకు ప్రకతి మేధస్సు అందించిందని అన్నారు. ప్రతివిద్యార్థి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. తన తల్లి శ్యామలాదేవి రిటైర్ అయిన తర్వాత పేద విద్యార్థుల కోసం ట్రస్ట్ ఏర్పాటు చేసి దాదాపు పదివేల మంది విద్యార్థులకు పైగా సాయం అందించినట్లు అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు లలిత కుమారి, ఉపాధ్యాయులు షణ్ముగం, పూర్వవిద్యార్థి సూరిరెడ్డి, యోగాచార్యులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించండి

**ప్రజాశక్తి- కార్వేటినగరం:** కార్వేటినగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సందర్భంగా మంగళవారం ఎంపీపీ లతబాలాజీ, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రవిరాజును ఘనంగా సన్మానించారు. ఎంపీపీ లతబాలాజీ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో వైద్యాధికారులు, వైద్యసిబ్బంది పాత్ర కీలకమన్నారు. వైద్యాధికారులు అందుబాటులో ఉండి చికిత్స అందించాలన్నారు. డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం నారాయణస్వామి చొరవతో కార్వేటినగరంకు 50 పడకల ఆసుపత్రి మంజూరు అయ్యిందన్నారు. ఆసుపత్రి నూతన భవనాలు పనులు కూడా జోరుగా సాగుతున్నాయన్నారు. పలువురు వైద్యాధికారులను, ఆశ వర్కర్లను. ఎంపీపీ సన్మానించారు. డాక్టర్ గోపినాద్, మహమ్మద్ యుసాఫ్, సర్పంచ్ ధనంజయవర్మ పాల్గొన్నారు.



డాక్టర్ రవి రాజును సన్మానిస్తున్న ఎంపీపీ లతబాలాజీ

## నాడు-నేడు పనులను పరిశీలించిన డీవైఈవో

**ప్రజాశక్తి-వెదురుకుప్పం:** మండలంలోని ఆర్కేఎంపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను డీవైఈవో రఘురామయ్య మంగళవారం పరిశీలించారు. పనుల నిర్వహణ పట్ల సంతప్తిని వ్యక్తం చేశారు. డివైఈవో వెంట జడ్పీటీసీ చలంపాళ్యం సుకుమార్, ఇన్‌చార్జి ఎంఈవో మంచికాయల విజయకుమార్, హెచ్ఎం తిరుపతయ్య ఉన్నారు.



# ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రతి రోజూ నిర్వహించాలి



వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** రెగ్యులర్‌గా ఆసుపత్రికి వచ్చే రోగుల విషయంలో వారికి నిర్వహించాల్సిన పరీక్షలు, తీసుకోవాల్సిన చర్యలలో ఎటువంటి నిర్లక్ష్యం తగదని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రతి వ్యాధిగ్రస్తుల్ని సమగ్రంగా పరిశీలించి వారికి కావాల్సిన పరీక్షలు చేయించి చికిత్స అందించాలన్నారు. అదేవిధంగా ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిరంతరం కొనసాగాలని ఎట్టి పరిస్థితిలోనూ ఆగకూడదని, డాక్టర్ సెలవు పెట్టిన ఆ మరుసటిరోజు తిరిగి కొనసాగించాలన్నారు. గర్భిణీలు, చిన్నపిల్లల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించాలని రక్తహీనత ఉన్న వారిని గుర్తించి వారికి వెంటనే చికిత్సలు అందించాలని ప్రధానంగా గర్భిణీ స్త్రీలలో ఈ సమస్యలు ఎక్కువగా ఉంటాయని వారికి సరైన ఆహారం ఇచ్చేలా చూడాలన్నారు. ఎంపిహెచ్ఎస్, ఎంపీహెచ్ఏలు క్షేత్రస్థాయిలో వైద్యపనులను పరిశీలించాలన్నారు. అదేవిధంగా సెంటర్లలో వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో 20మందికి పైగా ఉన్నారని ఎటువంటి పరిస్థితుల్లోనూ ఆ సచివాలయ పరిధిలో ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే తగు చర్యలు తీసుకుని ఎలా ఉండాలని అన్నారు. ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న పనులను నిరంతరం పర్యవేక్షించాలని, వేగంగా పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. వైద్యవత్తి చాలా విలువైనదని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు పోతాయని, ఎటువంటి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా బాధితులకు తగిన వైద్యసహాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు కాన్పు సమయంలో ఎక్కువగా ప్రైవేట్ ఆసుపత్రుల వైపు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో మరిన్ని మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బయటనుంచి వలస వచ్చే వారిసంఖ్య పెరుగుతుందని, ఈ వలసవచ్చే వారిలో ఎక్కువగా గర్భిణీ స్త్రీలు తక్కువ వయసులోనే ఉంటున్నారని వారికి సరైన చికిత్స అందించి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ప్రధానంగా ఇటువంటి వారికి సమస్య లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న లెక్కల ప్రకారం 1564 క్షయవ్యాధిగ్రస్తులు ఉన్నారని వారికి మరింత మెరుగైన వైద్యం అందించి చికిత్సలు చేస్తే చాలావరకు నివారించవచ్చునని అన్నారు. నాణ్యత ఆ గల ఆహారం అందించేందుకు పలువురు ముందుకు వస్తున్నారని వెంటనే అటువంటి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ముఖ హాజరుకు సంబంధించి మరిన్ని చర్యలు తీసుకొని వేగవంతంగా ఈ కార్యక్రమం సక్రమంగా అమలు అయ్యేటట్లు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రకాశం, అదనపు జిల్లా వైద్యాధికారి హరినాథరెడ్డి, డిపిఎంఓ శ్రీనివాసరావు, డిఏఓ రవిరాజు, డాక్టర్ సుదర్శన్, వైయస్సార్ హెల్త్ జిల్లా అధికారి రాజశేఖర్‌రెడ్డి, డిఎంఓ శ్రీనివాసులు, ఎస్ఓ. రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం పర్యటనను అడ్డుకోడానికి ముందస్తు కుట్ర

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** సభలు సమావేశాలు నిషేధిస్తూ జగన్మోహన్‌రెడ్డి సర్కారు విడుదల చేసిన జీవో నెం 01 బ్రిటిష్ పాలనను తలపిస్తోందని మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం నేతలు జగన్ సర్కార్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలు, సమావేశాలు నిర్వహించడానికి పోలీస్ యాక్ట్ 1861 అమలు చేయడం గతంలో బ్రిటిష్ పాలకులు కూడా ఈ విధంగా చేయలేదని చంద్రబాబు సభలకు వస్తున్న జనాన్ని చూసి భయపడి జడుసుకొని ఇటువంటి జీవోలు ఇస్తున్నారని అన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు కొన్ని ప్రత్యేక పరిస్థితులలోనే ఇస్తామని జీవో విడుదల చేయటం ఇది కేవలం వైఎస్ఆర్సిపి కార్యకర్తలకి వర్తిస్తుంది తెప్పించి ఇతర పార్టీలకు వర్తించదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం లోకేష్‌బాబు పాదయాత్రను, పవన్ కళ్యాణ్ బస్సుయాత్రను అడ్డుకోవడానికి ముందస్తుగా వేసిన ప్రణాళిక తప్ప మరొకటి కాదన్నారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మోహన్ రాజ్, వరుణ్ తేజ్, మేషాక్, సునీల్‌కుమార్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సప్తగిరి ప్రసాద్

# వైద్యాధికారి లోకేష్ సేవలు ఆదర్శనీయం

**వీడ్కోలు సభలో జడ్పీటీసీ శ్రీనివాసులు**

**ప్రజాశక్తి- శాంతిపురం:** మండలంలో గత రెండు సంవత్సరాలుగా కరోనా విపత్తుల పరిస్థితులు ఎదుర్కొని ప్రజలకు మానసిక ధైర్యాన్ని వైద్యాధికారి లోకేష్ ఇచ్చారని, లోకేష్ సేవలు ఆదర్శనీయమని జడ్పిటిసి సభ్యులు ఎస్.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల సచివాలయ కేంద్రంలో వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు కరోనా విపత్కర సమయంలో మండలంలోని ప్రతి అధికారిని, వైద్య సిబ్బందిని సమన్వయం చేసుకొని వైద్యపరంగా ప్రజలకు విలువైన సేవలు అందించారని కొనియాడారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో శాంతిపురం మండలాన్ని ప్రథమ స్థానంలో నిలువడానికి కారణం లోకేష్ అన్నారు. డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ జి.హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ మండలాన్ని జిల్లాలో అత్యుత్తమ స్థాయికి తీసుకొచ్చిన ఘనత డాక్టర్ పి.లోకేష్‌దేనన్నారు. ఎంపీడీవో ఏఎస్ హేమమాలిని మాట్లాడుతూ మండల వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించి జిల్లాపై స్థాయి అధికారుల నుంచి ఎంత ఒత్తిడున్న చిరునవ్వుతో ప్రతి ఒక్కరిని పలకరిస్తూ తన విదులను నిర్వహించారన్నారు. వీడ్కోలు సమావేశంలో పలువురు ఆయన సేవలను కొనియాడారు. మండల ఇంచార్జ్ వైద్యాధికారి డాక్టర్ వంశీకష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



డాక్టర్ లోకేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## క్రైం న్యూస్

### విద్యుత్ షాక్‌తో బీహార్ కూలీ మృతి

**ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం:** మండలంలో జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణంలో కూలి పనిచేస్తున్న బీహార్ యువకుడు మృతిచెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. జాతీయ రహదారి నిర్మాణంలో కూలి పనిచేస్తున్న రాజేష్ పాస్వాన్ (30) మంగళవారం విద్యుత్ షాక్‌తో మతి చెందాడు. వీరు బీహార్ నుంచి కూలీ పని కోసం వచ్చారు. మంగళవారం రాజేష్ పాస్వాన్ పనిచేస్తున్న స్థలంలో విద్యుత్ లైన్లు తగలడంతో కరెంట్ షాక్ గురై అస్వస్థకు గురైనాడు. ఎస్ఆర్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించే లోపే మతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కేసు నమోదు చేసి, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించామని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఆర్ పురం ఎస్సై షేక్షావలి తెలిపారు.

### సూచిక బోర్డును ఢీ కొన్న ద్విచక్రవాహనం

**ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి:** ప్రమాదపు హెచ్చరికను సూచించే బోర్డును ఢీకొని ద్విచక్రవాహనంలో ప్రయాణం చేస్తున్న సోమిరెడ్డి(58), చంద్రారెడ్డి(53)లకు తీవ్రగాయాలు అయ్యాయి. మంగళవారం రామకుప్పం మండలం దేసినాయనిపల్లికి చెందిన సోమిరెడ్డి, చంద్రారెడ్డి పలమనేరు నుండి ద్విచక్ర వాహనంపై వస్తూ బైరెడ్డిపల్లి మండలం చీలంపల్లి గ్రామ సమీపంలో ప్రమాదపు హెచ్చరిక బోర్డును ఢీకొన్నారు. వాహనాన్ని నపుడుతున్న సోమిరెడ్డి తలకు తీవ్రగాయాలు అవడంతో 108వాహనంలో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## అమర్‌నాథ్ రెడ్డికి ఘన స్వాగతం



**ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:** మండలం తీర్థం పంచాయతీ పంచాయతీ కేంద్రంలో మాజీ మంత్రి అమర నాథ్ రెడ్డికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. స్థానికంగా నిర్వహించిన ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో అమరనాథరెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. మండల పార్టీ అధ్యక్షులు బిఎం.కిషోర్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, నాయకులు పాల్గొన్నారు.

**గంగవరం:** మండలం కొత్తపల్లి పంచాయతీలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వం అవలవంభిస్తున్న విదానాలపై విమర్శలు గుప్పించారు. స్థానిక పార్టీ నాయకులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. సోమశేఖర్ గౌడ్, వెంకటరమణరెడ్డి, ప్రసాద్‌నాయుడు, మొగిలీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాశక్తి- నగరి:** టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని నగరిలోని పార్టీ శ్రేణులు గోడపత్రికలను విడుదల చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిననంతరం పట్టణ టిడిపి అధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న యవగళం పాదయాత్రను జయప్రదం చేయాలని, దీనికోసం క్షేత్రస్థాయి పార్టీ క్యాడర్ సంసిద్ధులై ఉండాలన్నారు. నగరి నియోజకవర్గంలో పుత్తూరు నుండి ప్రారంభమయ్యే పాదయాత్రలో అన్ని వర్గాల వారు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. కష్ణారెడ్డి, గుణశేఖర్ నాయుడు, జ్యోతి నాయుడు, సురేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.


# సంక్షిప్త వార్తలు

### ప్రజలు అభినందించేలా సేవలందించాలి

ప్రజాశక్తి-కార్వేటినగరం

ప్రభుత్వ అధికారులను ప్రజలు గుర్తించేలా సేవలు అందించాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ఎంపిపి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరువ చేసి వారి మన్ననలు అందుకోవాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులతో కలసి క్షేత్రస్థాయిలో పర్యటించి విధిగా సమస్యలను గుర్తించి పరిష్కారానికి కషి చేయాలన్నారు. అనంతరం పలు అభివద్ధి పనులకు ప్రణాళిక సిద్ధం చేసి ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయవర్మ, ఉపసర్పంచ్ శాంతి, తహసీల్దార్ అమరన్నాధ్, ఎంపీడీవో మోహన మురళీ. ఈవో మణి, హరి పాల్గొన్నారు.

### జల్లికట్టు నిర్వహిస్తే చర్యలు




**వెదురుకుప్పం:** మండలంలో జల్లికట్టు, కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై గోపి హెచ్చరించారు. రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో జల్లికట్టు, కోడిపందాలు నిర్వాహించారాదని ఆటోలో మైక్‌ల ద్వారా ప్రచారం చేశారు. గ్రామాలలో నిర్వహించే ఎద్దుల పందేలు, ఎద్దులను ఆటోల ద్వారా తరలిస్తే ఆటోలను సీజ్ చేసి, అట్టి ఎద్దులను తిరుపతి గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు కరపత్రాలను పంచారు. మండలంలో ఎక్కడైనా గ్రామాలలో జల్లికట్టు నిర్వహిస్తే సమాచారం అందించాలని కోరారు.

### వేరుశనగ విత్తనాలు పంపిణీ

**సోమల:** మండల కేంద్రమైన రైతు భరోసా కేంద్రం వద్ద ప్రజాప్రతినిధులు, వ్యవసాయశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో తుపాను కారణంగా పంట నష్టపోయిన 14మంది రైతులకు వేరుశనగ విత్తనాలను 80శాతం సబ్సిడీతో అందజేశారు. ఈసందర్భంగా వ్యవసాయశాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ మాండూస్ తుపాన్ కారణంగా మండలంలో వేరుశనగ పంట వేసి వర్షం కారణంగా పంట పూర్తిగా నష్టపోయిన 14 మంది రైతులను గుర్తించి వారికి మంత్రి పెద్దిరెడ్డి ఆదేశానుసారం వేరుశనగ విత్తనాలను సబ్సిడీతో అందజేయడం జరుగుతుందని వీరు తిరిగి పంట వేసుకొని లబ్ధి పొందాలన్నదే ప్రభుత్వలక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజు వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### వైఎస్సార్ బీమా అందజేత



**సోమల:** మండలంలోని ఎస్.నడింపల్లి పంచాయతీ సూరయ్యగారిపల్లె ఎస్సీ కాలనీకి చెందిన వి.రామాంజులు అనారోగ్యం కారణంగా గత మూడు రోజుల క్రితం మతి చెందాడు. ఈక్రమంలో ప్రభుత్వం నుంచి మంజూరు అయిన వైఎస్సార్ బీమా నగదు రూ.10 వేలను మంగళవారం ఎంపీపీ ఈశ్వరయ్య, సర్పంచ్ వెంకటరమణ మతుడి భార్య సుగుణకు అందజేశారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ ప్రభాకర్, అమాస మోహన్ వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీలత పాల్గొన్నారు.

### ప్రభుత్వ కార్యక్రమాలు తెలియజేయాలి

**బంగారుపాళ్యం:** ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాలని తుంబకుప్పం ప్రాథమిక మహిళ వైద్యులు శిరీష అన్నారు. మంగళవారం మండలంలోని తుంబకుప్పం ప్రాథమిక వైద్యకేంద్రంలో ఆశా వర్కర్ల సమావేశం జరిగినది. ఆమె మాట్లాడుతూ గ్రామంలో క్షయ, డెంగీ, మలేరియా జ్వరాల గురించి ప్రతి ఆశ కార్యకర్త తెలుసుకోవాలని, వాటికి నివారణ ఉపాయకంగా మందులు వారికి అందించ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లోహిత్ చంగల్ రాయలు, డిపిఎంఓ దయానంద్, ఎంపిహెచ్ఓ బహస్పతి, మండల ఆరోగ్య సూపర్వైజర్ రామకష్ణ పాల్గొన్నారు.



### నాడు- నేడు పనులు వేగవంతం చేయాలి: డీఈఓ

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** నాడు- నేడు పనులను విజయవంతంగా పూర్తిచేయడంతో పాటు జగనన్న గోరుముద్ద పథకాన్ని సమర్థవంతంగా మెనూ ప్రకారం విద్యార్థులకు అందేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయంద్రరావు అన్నారు. మంగళవారం స్థానిక విద్యాశాఖ కార్యాలయం నుండి జిల్లాలోని డీవైఈవో, మండల విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు- నేడు, పదో తరగతి పరీక్షలు, ఎస్ఏ- 2 పరీక్షల నిర్వహణ, ముఖ ఆధారిత హాజరు నమోదు వంటి అంశాలపై చర్చించారు.

### త్రివిధ దళాల్లో చేరాలంటే ఎన్‌సిసి మార్గదర్శకం



**బంగారుపాళ్యం:** త్రివిధ దళాల్లో చేరాలంటే ఎన్‌సిసి మార్గదర్శకమని ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి క్యాడెట్లకు ఉత్తీర్ణత సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సిసి ద్వారా విద్యార్థుల్లో ఉత్తమ భావాలు పెంపొందుతాయని, జీవితంలో ఎదగడానికి ఎంతో ఉపకరిస్తుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎన్‌సిసి క్యాడేట్లకు వివిధరకాల పురస్కారాలను, ప్రోత్సాహకాలను అందజేస్తున్నాయని, త్రివిధ దళాల్లో చేరాలనుకునే యువతకు ఎన్‌సిసి మహద్వారం వంటిదన్నారు. అసోసియేట్ ఎన్‌సిసి అధికారి ప్రసాద్ రెడ్డి, గిరిజ, రాధాకష్ణ పాల్గొన్నారు.

### వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు కృషి చేస్తాం

**పలమనేరు:** వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఆస్తులు పరిరక్షించడానికి కషి చేస్తామని జిల్లా ప్రెసిడెంట్ అమ్ము, సెక్రటరీ మొహిద్దిన్ బాష తెలిపారు. మంగళవారం ప్రెసిడెంట్ అమ్మును, సెక్రెటరీ హాజీ ఎస్.మొహిద్దిన్ బాషను ఆయన నివాసంలో పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. త్వరలో జిల్లాకలెక్టర్ హరినారాయణన్‌ను కలవనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన కార్యాలయములో కార్యకలాపాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

